జగిత్యాల: మొక్క నాటి నీళ్లు పోస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ, సిబ్బంది

కోరుట్ల: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

- వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి
- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు

జగిత్యాల, జూలై 16: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ కోరారు. జగిత్యాల సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి, వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. డీఈలు గంగారాం, రాజిరెడ్డి, ఏఏవో భూమయ్య, ఏడీఈలు జవహర్ నాయక్, హరీశ్, వరుణ్ ఏఈలు అశోక్‌రెడ్డి, సంతోష్‌కుమార్, సుందర్, అధికారులు రాంజీ, బాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కోరుట్ల, జూలై 16: వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య కోరారు. పట్టణ శివారులోని ఏఖీన్‌పూర్‌లో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్ సుజాత, నాయకులు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, సంగ లింగం, అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

నర్సింహులపల్లిలో ఓ ఇంటి ఆవరణలో పాత టైర్లలో నిల్వ ఉన్న నీటిని పరిశీలిస్తున్న ఎంపీవో

సారంగాపూర్, జూలై 16: గ్రామాల్లో ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో రామకృష్ణరాజు సూచించారు. బీర్‌పూర్ మండలం బీర్‌పూర్, తుంగూర్, కొల్వాయి, నర్సింహులపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పారిశుధ్య పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

జగిత్యాల అర్బన్, జూలై 16: జగిత్యాల మున్సిపల్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. అలాగే, పట్టణంలో వీధి కుక్కల బెడదను నివారించాలని కౌన్సిలర్లు బొడ్ల రాజు, పంబాల రాము, జుంబర్తి రాజ్‌కుమార్, కూతురు శేఖర్, నాయకులు రాంమోహన్‌రావు తదితరులు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, అధికారులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదను నివారించాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

పంటల సాగుపై అవగాహన

సారంగాపూర్/వెల్గటూర్/ ఇబ్రహీంపట్నం, జూలై 16: సారంగాపూర్, వెల్గటూర్, ఇబ్రహీంపట్నం రైతువేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుకు సంబంధించి వివిధ అంశాలపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏవోలు తిరుపతి నాయక్, దీపిక, ఏఈవోలు వెంకటేశ్, ఆంజనేయులు, వినోద్, నరేశ్, హరీశ్, శ్యాం, రవళి, ఆదర్శ రైతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సర్కారు

మెట్‌పల్లి, జూలై 16: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకుడు పల్లె గంగారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నరేందర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

మేడిపల్లి, జూలై 16: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో పార్టీ మండల కమిటీని మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా చేపూరి నాగరాజు, కార్యదర్శిగా పుప్పాల శ్రీధర్, అధికార ప్రతినిధిగా చొప్పరి ఎర్రన్న ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, వినోద్, లాజర్‌బాయ్, సాయిని గంగారెడ్డి, మాలోత్ లచ్చనాయక్, జిల్లా రమేశ్, నర్సయ్య, గంగాధర్, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మ్యాకల రాజు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

మెట్‌పల్లి, జూలై 16: వాహనాల చోరీ కేసులో ఇద్దరిని మెట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు విలేకరులతో వివరాలు వెల్లడించారు. గత నెల 29న చౌలమద్దిలో ట్రాక్టర్ ట్రాలీ, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఈనెల 12న టీవీఎస్ స్టార్ ద్విచక్ర వాహనం అపహరణకు గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఆర్టీసీ డిపో సర్కిల్ వద్ద సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. రామారావుపల్లెకు చెందిన పొన్నం రవీందర్‌గౌడ్, మల్లాపూర్ మండలం రత్నాపూర్‌కు చెందిన మదికుంట మహేశ్‌గా గుర్తించడంతో పాటు వాహనాల చోరీ విషయం బయటపడింది. రవీందర్‌గౌడ్ ట్రాక్టర్ ట్రాలీలను కొనడం, అమ్మడం చేసేవాడు. ట్రాలీల కోసం చుట్టుపక్కల వెతుకుతుండగా చౌలమద్ది శివారులో పార్కింగ్ చేసి ఉన్న ట్రాలీ కనిపించగా, ఎవరు లేనిది గమనించి దానిని అపహరించుకువెళ్లి రంగు మార్చి దాచిపెట్టాడు. మహేశ్ మద్యం, జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. పార్కింగ్ చేసి ఉన్న టీవీఎస్ స్టార్‌సిటీ మోటార్ సైకిల్ ఎత్తుకెళ్లాడు. అయితే వీరిద్దరు తాము దొంగతనం చేసిన వాహనాలను విక్రయించేందుకు మెట్‌పల్లికి తెస్తుండగా పోలీసులకు చిక్కారు. ఇద్దరిని అరెస్టు చేసి, ట్రాక్టర్ ట్రాలీ, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ చిరంజీవి, సిబ్బందిని ఆయన అభినందించారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బండలింగాపూర్‌లో ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మెట్‌పల్లి రూరల్, జూలై 16: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ తెలిపారు. మండలంలోని బండలింగాపూర్, వెల్లుల్ల గ్రామాల్లో మంగళవారం 'అమ్మ మాట -అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీ తీశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీల్లో ప్రీ స్కూల్ విద్యను అమలు చేయడం జరుగుతోందని, ఆటపాటలతో విద్యాబోధన కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, రాధిక, లక్ష్మి, లత, ఉమ, నీరజ, భాగ్యలక్ష్మి, వెన్నెల, గంగమణి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మల్యాల, జూలై 16: మండల కేంద్రానికి చెందిన బెక్కం లక్ష్మణ్ ఇటీవల మృతి చెందగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తరపున బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేలను మంగళవారం మండల కాంగ్రెస్ శ్రేణులు అందజేశారు. అలాగే, బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సత్యం ఫోన్ చేసి ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వొల్లాల మల్లేశం గౌడ్, శనిగరపు తిపుపతి, లక్ష్మణాచారి, బండి రవీందర్, మ్యాక లక్ష్మణ్, ఆగంతం వంశీ, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

CHANGE OF NAME
★I, KONAPARTHI ROJA, D/o KONAPARTHI RAJENDHAR, Beedi Roller, shall henceforth be known as NARUKULLA ROJA W/o. RAMESH.
NTK-000

CHANGE OF DATE OF BIRTH
★I, YELLALA KONDAL REDDY Father of No.16122727H, Rank: NK, Name: YELLALA KIRAN KUMAR, R/o. H.No.4-64/6/3, Village: Porandla, Mandal: Thimmapur, Dist: Karimnagar, State: Telangana, Pin:505469, My Correct Date of Birth is 02/02/1971 but not 02/02/1972 vide affidavit dated 13/02/2024, Henceforth My Date of Birth is 02/02/1971 for all Purposes.
NTK-325463

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

కొండగట్టులో ఒంటరిగా వెళ్తున్న వ్యక్తిపై దాడి

మల్యాల, జూలై 16: కొండగట్టు దిగువన గల ఓ పెట్రోల్ బంక్ నుంచి బల్వంతాపూర్ క్వారీ వైపు వెళ్లే మార్గంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన స్వామిపై గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో దాడి చేశారు. అతని వద్ద ఉన్న బంగారం, వెండి, నగదు, ఫోన్‌ను సైతం ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దొంగల ఆనవాళ్లను బాధితుడు చెప్పినట్లు వ్యూహాత్మక చిత్రాలను గీసి సామాజిక మాధ్యమాల్లో సైతం విడుదల చేసినట్లు తెలిపారు. నిందితుల ఆనవాళ్లు గుర్తించిన వారు మల్యాల సీఐ సెల్ 87126 56818, ఎస్ఐ సెల్ నంబర్ 87126 56830కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఇబ్రహీంపట్నం, జూలై 16: మండలంలోని తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను మాజీ సర్పంచ్ నేరేళ్ల హేమలత మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సురిగి శ్రీనివాస్, కార్తీక్, విజయ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

మల్యాల, జూలై 16: కొండగట్టు అంజన్నను మంగళవారం మల్కాజ్‌గిరి కోర్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తి జీవీ మహేశ్ నాథ్, సిద్దిపేట కోర్టు జూనియర్ సివిల్ న్యాయమూర్తి చందన, ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన హుస్నాబాద్‌కు చెందిన పూర్ణ కుటుంబ సభ్యులతో వేర్వేరుగా దర్శించుకున్నారు. అర్చకులు ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారి శేషవస్త్రాలతో అధికారులు సత్కరించారు.

త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు

మారుతీనగర్, జూలై 16: పట్టణంలోని త్రిశక్తి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఆలయ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేదపండితుడు విధుమౌళి శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత-సత్యనారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పరామర్శ

కొడిమ్యాల, జూలై 16: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొరండ్ల నరేందర్ రెడ్డి కాలుకు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం గౌడ్, ఒల్లాల లింగాగౌడ్, బండపల్లి అంజన్‌కుమార్, కొత్తూరి స్వామి, రమేశ్, గుంటి తిరుపతి తదితరులున్నారు.

పెద్దపులి వేషధారణలో విన్యాసాలు

కొడిమ్యాల, జూలై 16: మండలంలోని ఆయా గ్రామాల్లో మొహర్రం పురస్కరించుకొని యువకులు పెద్దపులి వేషధారణలో విన్యాసాలు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, తదితరులున్నారు.

రోడ్డుపై పడ్డ గ్రానైట్ బండ

కొడిమ్యాల, జూలై 16: మండలంలోని జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై నమిలకొండ గ్రామ శివారులో రెండు రైల్వే గేట్ల మధ్యలో రోడ్డుపై సోమవారం రాత్రి గ్రానైట్ బండ లారీపై నుంచి జారి పడింది. ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సందీప్ ఘటనా స్థలానికి వెళ్లి రెండు జేసీబీలతో పక్కకు తీసే ప్రయత్నం చేయగా కదలలేదు. బండ కొట్టి తుర్కాశీకానీ వాసులను రప్పించి గ్రానైట్ బండను రెండుగా విడగొట్టారు. అనంతరం జేసీబీల సహాయంతో పక్కకు నెట్టి రోడ్డుపై ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 16: బీఆర్ఎస్ కౌన్సిలర్ సమిండ్ల వాణి-శ్రీనివాస్ అత్తమ్మ కళావతి కాలుకు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, శీలం ప్రవీణ్ పరామర్శించారు.

పంట రుణమాఫీ హర్షణీయం

రాయికల్, జూలై 16: రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల పంట రుణమాఫీ చేయడం హర్షణీయమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రుణమాఫీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రావు, రాజిరెడ్డి, నర్సయ్య, రమేశ్, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 16: జగిత్యాల కలెక్టరేట్‌లో డీఆర్డీవో, ఎస్‌బీఐ, ఐడీవోసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కట్టు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు మంగళవారం మహిళా సాధికారత బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం సభ్యులు అశ్విని, అపర్ణ, అకౌంటెంట్ నరేశ్, శైలజ, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల రూరల్, జూలై 16: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు మలేరియా నిర్ధారణ పరీక్షలు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ బెనర్జి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మమాట-అంగన్‌వాడీ బాట

సారంగాపూర్/కోరుట్ల రూరల్, జూలై 16: సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి, కోరుట్ల మండలం అయిలాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలి

మల్లాపూర్, జూలై 16: గ్రామాల్లో ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో శ్రీనివాస్ సూచించారు. మండలంలోని రాఘవపేట, మల్లాపూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇండ్ల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వాహిని, సీహెచ్‌వో రాంమోహన్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఈవో భూమేశ్వర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల రూరల్, జూలై 16: మోరపెల్లి గ్రామంలో ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం జగిత్యాల ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు గౌడ సంఘం సభ్యుడు సల్లూరి శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి అదే స్థలంలో తిరిగి ఈత మొక్కలు నాటించాలని కోరారు.

అల్ఫోర్స్‌లో మెహందీ ఉత్సవ్

జగిత్యాల, జూలై 16: పట్టణంలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో మంగళవారం మెహందీ ఉత్సవ్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

మల్లాపూర్, జూలై 16: మండలంలోని రాఘవపేట గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో ఈనెల 18న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (లోకల్ కోర్టు) నిర్వహిస్తున్నట్లు ఏడీఈ శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక చైర్మన్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ కిషన్, మెంబర్ రాజాగౌడ్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళాశక్తి కుట్టు మిషన్ కేంద్రాల పరిశీలన

మల్యాల, జూలై 16: మండలంలోని ముత్యంపేట, తాటిపల్లి, రామన్నపేట, రాంపూర్ గ్రామాల్లో మహిళా శక్తి ద్వారా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలను మంగళవారం డీఆర్డీవో సంపత్‌రావు పరిశీలించారు. ఏపీఎం చిన్న రాజయ్య, సీసీ కృష్ణమోహన్, వీవోఏ సుధ, సెంటర్ నిర్వాహకురాలు రమ తదితరులున్నారు.

జగిత్యాల రూరల్, జూలై 16: జగిత్యాల అర్బన్, రూరల్ మండలం అంబారిపేట్, చలిగల్ గ్రామాల్లో మహిళా శక్తి యూనిట్లను మంగళవారం జిల్లా ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, వీవో అధ్యక్షురాలు కళావతి, సీసీలు విద్య, సాగర్, గంగారాం, వీవోఏలు శేఖర్, లౌక్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పాస్ ద్వారా ఎరువులను విక్రయించాలి

కోరుట్ల రూరల్, జూలై 16: ఈ-పాస్ ద్వారా ఎరువులను విక్రయించాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు లావణ్య పేర్కొన్నారు. పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఆమె తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి నాగమణి, ఏఈవో నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌లో తనిఖీలు

మెట్‌పల్లి, జూలై 16: పట్టణంలోని ఓ రెస్టారెంట్‌లో ఆహార కల్తీ నిరోధక శాఖ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష మంగళవారం తనిఖీలు చేపట్టారు. కాలం చెల్లిన లిక్విడ్‌ను పారబోయించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, జూలై 16 : ఇన్‌స్పైర్ అవార్డ్స్-మానక్ అవార్డులకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో డీఈవో డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శివకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి రాజేశ్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మేడిపల్లి, జూలై 16: మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద జడ్పీ నిధులు రూ 1.50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మంగళవారం కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టపల్లి రమేశ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మాజీ సభ్యుడు షేక్ హైమద్, మాజీ ఉపసర్పంచ్ నూతిపెల్లి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

సారంగాపూర్, జూలై 16: మండలంలోని రేచపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం మొహర్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యువకులు, చిన్నారులు పులి వేషధారణలో సందడి చేశారు. గ్రామ పంచాయతీ పక్కన ఏర్పాటు చేసిన పీరీల వద్ద గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుచప్పుళ్ల మధ్య పీరీల ఊరెగింపు నిర్వహించి, గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

మారుతీనగర్, జూలై 16: పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. ఇక్కడ టీఆర్ఎస్‌వై నియోజకవర్గ నేత ఒజ్జెల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది అశోక్, ముత్తయ్య, సోమయ్య తదితరులున్నారు.

జగిత్యాల వాసికి డాక్టరేట్

జగిత్యాల టౌన్, జూలై 16: జిల్లా కేంద్రానికి చెందిన వూటూరి ధర్మతేజ కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేయగా హైదరాబాద్‌లో ట్రిపుల్ ఐటీ 23వ స్నాతకోత్సవంలో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కలైసెల్వీ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ధర్మతేజ ప్రస్తుతం ఇంటెల్ కంపెనీలో రీసెర్చ్ సైంటిస్ట్‌గా పని చేస్తున్నారు.

గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి

మేడిపల్లి, జూలై 16: గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లో మంగళవారం సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి గల్ఫ్ జేఏసీ బృందం వినతి పత్రం అందజేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ. 500 కోట్లు కేటాయించి, మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకు జీవో విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో గల్ఫ్ జేఏసీ నాయకులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మంద భీంరెడ్డి, గంగుల మురళీధర్‌రెడ్డి, త